

కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరుతున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి



ప్రచార రథాన్ని ప్రారంభిస్తున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి



మ్యానిఫెస్టోను చూపిస్తూ ఓటును అభ్యర్థిస్తున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి

# అభివృద్ధి చేశాం.. ఆదరించండి

- కేసీఆర్ నాయకత్వాన్ని బలపర్చండి
- ఇంటింటికీ ప్రచారంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి



బిడ్డా నిన్నే గెలిపిస్తామంటున్న మహిళ



లెనిన్ నగర్ ప్రంశాంత్ హిల్స్‌లో ఇంటింటికీ ప్రచారంలో పాల్గొన్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి

బడంగ్‌పేట,నవంబర్2: అభివృద్ధి చేశాం.. ఆశీర్వదించి కారు గుర్తు ఓటు వేయాలని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని లెనిన్ నగర్ కట్టమైసమ్మ దేవాలయంలో మంత్రి ప్రత్యేక పూజలు చేసి ఇంటింటి ప్రచారం చేశారు. అనంతరం ప్రచారం రథాలను ప్రారంభించారు. కార్యక్రమంలో మేయర్ దుర్గా దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, కార్పొరేటర్లు సిద్దాల బీరప్ప, అనిల్ కుమార్ యాదవ్,వేముల నర్సింహ, పవన్ కుమార్ యాదవ్,లావణ్య, భూపాల్ రెడ్డి, రవినాయక్, బీఆర్ఎస్ నాయకులు అర్కల కామేశ్ రెడ్డి, దిండి భూపేశ్ గౌడ్, పల్లె జంగయ్య, శ్రీను నాయక్, మీనా నాగేశ్, రమేశ్ పాల్గొన్నారు.

### అభివృద్ధి, సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి

కందుకూరు, నవంబర్ 2 : మంత్రి సబితా ఇంద్రారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ వట్నాల శోభ ఈశ్వర్‌గౌడ్, ఎంపీటీసీ మహిళా విభాగం అధ్యక్షురాలు తాండ్ర ఇందిరమ్మ దేవేందర్ కోరారు. గురువారం మండల పరిధిలోని నియోజావర్గం ఎమ్మెల్యే ఎమ్మెల్యే అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి విజయం కోసం జబ్బార్‌గూడ, తిమ్మాపూరు, బైగరికంచె, సాయిరెడ్డిగూడ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎంపీటీసీ తాండ్ర ఇందిరమ్మ దేవేందర్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సురుసాని రాజశేఖర్‌రెడ్డి యూత్ నాయకులు తాళ్ల కార్తీక్, విఘ్నేశ్వర్‌రెడ్డి, సోషల్ మీడియా కన్వీనరు బొక్క దీక్షిత్‌రెడ్డి, ఢీల్లి శ్రీధర్ ముదిరాజ్, రామక్రిష్ణ దశరథ ముదిరాజ్, ఎంపీటీసీ కాకి రాములు, మహేందర్‌రెడ్డి, పారిజాతం, సుదర్శన్‌రెడ్డి.శ్రీనివాస్‌రెడ్డి, హన్మంత్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు జంగయ్య, రాములు, దేశం క్రిష్ణారెడ్డి, సత్యనారాయణరెడ్డి, సంజీవరెడ్డి, సుగుణమ్మ, గణేశ్, సుదాకర్,జంగారెడ్డి.జైపాల్, భిక్షపతి, ఆయా పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న మాజీ ఎంపీపీ శోభ ఈశ్వర్‌గౌడ్

### సబితాఇంద్రారెడ్డిని గెలిపించుకుందాం

ఆర్కేపురం, నవంబర్ 2 : ప్రజలందరికీ అందుబాటులో ఉండే నాయకురాలు మహేశ్వరం బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి సబితాఇంద్రారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని సరూర్‌నగర్ బీఆర్ఎస్ నాయకులు అన్నారు. సబితాఇంద్రారెడ్డికి మద్దతుగా శుక్రవారం సరూర్‌నగర్ డివిజన్ పరిధిలోని ఇంద్రహిల్స్, శంకర్‌నగర్, భగత్‌సిం గ్‌నగర్ ఫేస్-1లో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

## మంత్రి సబితారెడ్డి వాహనం తనిఖీ



మంత్రి వాహనాన్ని తనిఖీ చేస్తున్న ఎస్ఎస్‌టీ టీమ్ సభ్యులు

బడంగ్‌పేట, నవంబర్2: మహేశ్వరం నియోజక వర్గం బీఆర్ఎస్ అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి ప్రయాణిస్తున్న కాన్వాయిని ఎన్నికల ఎస్ఎస్‌టీ టీమ్ గురువారం బాలాపూర్ శివాజీ చౌక్ దగ్గర తనిఖీలు చేశారు. ఆమె దగ్గర ఏమి దొరకక పోగా, తనిఖీలు చేసి మంత్రి కాన్వాయిని వదిలి పెట్టారు. తనిఖీ చేసేందుకు మంత్రి పూర్తి స్థాయిలో సహకరించారని తెలిపారు.

## మంత్రి సబితపై విమర్శలు సరికాదు

కందుకూరు, నవంబర్ 2 : మంత్రి సబితా ఇంద్రారెడ్డిపై కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శలు చేయడం తగదని జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గంగాపురం లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చగారి లక్ష్మారెడ్డి, మేయర్ పారిజాత నర్సింహారెడ్డి ఇండ్లపై ఐటీ దాడులు జరుగడం మంత్రికి ఏమి సంబంధం అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఐటీ దాడులు జరుగుతాయన్న విషయం తెలుసుకోకుండా మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రమేయం ఉందని చెప్పడం పట్ల వారు ఖండించారు. ఎలుక మేఘనాథ్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, సర్పంచ్ సాయిలు, కొండల్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, సంజీవరెడ్డి, నవీన్, రాజుగౌడ్, యూత్ నాయకులు తాళ్ల కార్తీక్, విశ్వేశ్వర్‌రెడ్డి, బొక్క దీక్షిత్ రెడ్డి, రామక్రిష్ణా, రామానూజన్, రామక్రిష్ణా, వెంకట్‌రెడ్డి, పాల్గొన్నారు.

## నీచ రాజకీయాలకు కేరాఫ్ కాంగ్రెస్

ఆర్కేపురం, నవంబర్ 2 : భౌతిక దాడులకు, నీచ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ పార్టీ అని, బడంగ్‌పేట్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి చిల్లర రాజకీయాలు మానుకొని, మంత్రి సబితాఇంద్రారెడ్డిపై చేసిన ఆరోపణలను వెంటనే వెనక్కి తీసుకోవాలని మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ, డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేశ్ అన్నారు. బడంగ్‌పేట్ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి ఇంటిపై ఐటీ అధికారులు సోదాలు చేస్తే మంత్రి సబితాఇంద్రారెడ్డి ప్రోత్సాహంతోనే ఐటీ దాడులు చేశారని పారిజాత నర్సింహారెడ్డి ఆరోపణలను ఖండిస్తూ గురువారం ఆర్కేపురం డివిజన్ గ్రీన్‌హిల్స్ కాలనీలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు.

## క్రైస్తవుల సంక్షేమానికి పెద్దపీట



క్రిస్టియన్ల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి సబితాఇంద్రారెడ్డి

బడంగ్‌పేట్, నవంబర్ 2 : మహేశ్వరం నియోజకవర్గంలోని క్రైస్తవుల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేశానని మహేశ్వరం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సబితాఇంద్రారెడ్డి అన్నారు. గురువారం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్‌గూల్ కేఎల్ కన్వెన్షన్‌లో నిర్వహించిన మహేశ్వరం నియోజకవర్గ క్రిస్టియన్ల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. ఆధ్మాతికతతో మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. శాంతి, కరుణ, ప్రేమ, సేవ అన్న జీసస్ బోధనలు ఎంతో గొప్పవని, ఈ బోధనలతో సమాజంలో శాంతి, సౌభాతృత్వం నెలకొంటుందన్నారు. క్రిస్టియన్ మైనార్టీల ఆత్మగౌరవం పెంపొందించేలా 2 ఎకరాల స్థలంలో రూ. 10 కోట్లతో క్రిస్టియన్ల భవనం నిర్మిస్తామని తెలిపారు.



బేగరికంచెలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకుడు సురేందర్‌రెడ్డి



జబ్బార్‌గూడలో ప్రచారం చేస్తున్న జడ్పీటీసీ జంగారెడ్డి



శంకర్‌నగర్‌లో ఇంటింటికీ ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు